**బుధవారం 1 నవంబరు 2017**

# ఎట్టకేలకు అంగన్‌వాడీ భవనం నిర్మాణం పూర్తి

**కౌతవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే :** మండలంలోని కౌతవరం-కాశీగూడెంలోని అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయి. నిధులు చాలక చివరి దశలో పనులు నిలిచి పోయి నెలల తరబడిగా ఈ భవనం వృథాగా పడి ఉంది. దీంతో చిన్నారులు చిన్న రేకుల షెడ్‌లో గడుపుతున్నారు. ఈ నేపథ్యంలో రెండేళ్ల కిందట స్త్రీశిశుసంక్షేమశాఖ నిధులు ₹ 10 లక్షలతో కాశీగూడెంలో నూతన భవన నిర్మాణం చేపట్టారు. కొత్త మోడల్‌లో భవనం వైశాల్యం పెంచడంతో వచ్చిన నిధులు సరిపోలేదు. శ్లాబ్, గోడలు ఇతర నిర్మాణాలు పూర్తి కాగా, ప్లాస్టింగ్, ఫ్లోరింగ్, విద్యుత్, రంగులు లేక పనులు ఆగిపోయాయి. ఎట్టకేలకు జడ్పీ నిధులు ₹ 3 లక్షలు మంజూరు కావడంతో గత కొన్ని రోజులుగా పనులు నిర్వహిస్తున్నారు. ప్లాస్టింగ్, ఫ్లోరింగ్ పూర్తి చేసి విద్యుత్తు మీటర్‌ను ఏర్పాటు చేశారు. తలుపులు, దర్వాజాలు బిగిస్తున్నారు. దీంతో త్వరలో నూతన భవనం అందుబాటులోకి రానుంది.



**తుది దశలో ఉన్న నిర్మాణ పనులు**

**గురువారం 2 నవంబరు 2017**

# వ్యక్తి మృతిపై కేసు నమోదు

**కౌతవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే:** మండలంలోని కౌతవరంలో స్థలవివాదం నేపథ్యంలో ఒత్తిడికి గురై స్థానికుడైన శీరం సత్యనారాయణ(56) బుధవారం గుండెపోటుతో మృతి చెందాడు. ఈ మేరకు ఆయన కుమారుడు మురళీకృష్ణ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ శివప్రసాద్ తెలిపారు.

శుక్రవారం 3 నవంబరు 2017

## ప్రత్యేక హోమాలు, వనసమారాధన

**కౌతవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే:** మండలంలోని కౌతవరం షిర్డీసాయి ఆలయంలో గురువారం ప్రత్యేక ఆద్యాత్మిక, హోమాలను నిర్వహించారు. విజయవాడ వైద్యుడు నాదెళ్ల రమేష్ కుటుంబసభ్యులు బాబాకు నూతన పట్టు వస్త్రాలను అందజేశారు. అనంతరం కార్తీక వనసమారాధన జరిపారు. ఏర్పాట్లను ఆలయ కమిటీ ఛైర్మన్ కానూరి బాలకృష్ణమోహన్, కమిటీ సభ్యులు వడ్లమూడి శైలజ, పద్మజ, సీతామహాలక్ష్మి, పడమట సుజాత తదితరులు పర్యవేక్షించారు.



పూజలు చేస్తున్న మహిళలు

ఆదివారం 5 నవంబరు 2017

## నేడు కౌతవరంలో ఇంటింటికి తెదేపా

**కౌతవరం (గుడ్లవల్లేరు):** మండలంలోని కౌతవరం గ్రామంలో ఆదివారం ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం జరుగుతుందని ఆ పార్టీ గ్రామ అధ్యక్షులు, జిల్లా పాలసమితి డైరెక్టర్ వల్లభనేని బాబూరావు వెల్లడించారు. మేజర్ పంచాయతీల్లో ఒకటైన కౌతవరంలో జరిగే ఇంటింటికి తెదేపా కార్యక్రమంలో మంత్రి దేవినేని ఉమా, ఎంపీ కొనకళ్ల నారాయణరావు ముఖ్యఅతిథులుగా పాల్గొంటారని ఆయన వెల్లడించారు. ఆరోజు సాయంత్రం పార్కులో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు.

# అంగన్‌వాడీ భవనం నిర్మాణం పూర్తి

**కౌతవరం (గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే:** మండలంలోని కౌతవరం గ్రామంలోని గ్రంథాలయం పక్కనున్న అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులు ఎట్టకేలకు పూర్తయ్యాయి. ఇచ్చిన నిధులు చాలక చివరి దశలో నిలిచిపోయి, నెలల తరబడి భవనం వృథాగా ఉన్న విషయం తెలిసిందే. ఫలితంగా ఎప్పటిలా చిన్నారులు చిన్న అద్దె గదిలో గడిపేవారు. ఈ నేపథ్యంలో రెండేళ్ల క్రితం స్త్రీ శిశుసంక్షేమ శాఖ నిధులు ₹ 10 లక్షలతో ఇక్కడ కొత్త భవన నిర్మాణం చేపట్టారు. దాని వైశాల్యం పెంచడంతో నిధులు సరిపోలేదు.



రంగులు వేసి సిద్ధం చేస్తున్న భవనం

ఫలితంగా శ్లాబ్, గోడలు వరకు పూర్తవగా... ప్లాస్టింగ్, ఫ్లోరింగ్, విద్యుత్ పనులు నిలిచిపోయాయి. ఎట్టకేలకు జడ్పీ నిధులు ₹ 3 లక్షలు మంజూరవడంతో గత కొన్ని రోజులుగా భవనం పనులు మొదలుపెట్టారు. ఈక్రమంలో ప్లాస్టింగ్, ఫ్లోరింగ్ పూర్తి చేసి విద్యుత్తు మీటర్ ఏర్పాటు చేశారు. తలుపులు, దర్వాజాలు బిగించి రంగులు వేసి ప్రారంభానికి ముస్తాబు చేశారు.

# ₹ 1.56 కోట్ల అభివృద్ధి పనులు

## నేడు మంత్రి ప్రారంభోత్సవాలు

**కౌతవరం (గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే:** మండలంలోని కౌతవరంలో ఆదివారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరగనున్నాయి. గుడ్లవల్లేరు తర్వాత మేజర్ పంచాయతీల్లో రెండోదైన కౌతవరంలో కొన్ని నెలలుగా రూ.కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్న సంగతి తెలిసిందే. వీటిని ఆదివారం మంత్రులు దేవినేని ఉమా, నారాయణ ప్రారంభిస్తారని జిల్లా పాలసమితి డైరెక్టర్ వల్లభనేని బాబూరావు, తెదేపా నాయకడు మల్లిపెద్ది సుబ్రహ్మణ్యం చౌదరి వెల్లడించారు. సినీనటులు కైకాల సత్యనారాయణ తన స్వగ్రామం కౌతవరంలో నేరుగా పంచాయతీరాజ్ నిధులు మంజూరు చేయించడంతో, రూ.50 లక్షల వ్యయంతో ఎనిమిది సీసీ రోడ్లు నిర్మించారు. ఎస్టీ ఉప ప్రణాళిక నిధులు ₹ 10 లక్షల వ్యయంతో ఎస్టీ కాలనీలో 2 సిమెంట్ రోడ్లు నిర్మించారని చెప్పారు. అలాగే చెరో ₹ 9 లక్షల వ్యయంతో కాశీగూడెం, వెంకటనారాయణచెరువు వద్ద నిర్మించిన అంగన్‌వాడీ కేంద్ర భవనాలను మంత్రులు ప్రారంభిస్తారని ఆయన చెప్పారు. దీంతో పాటు 14వ ఆర్థిక సంఘం, ఉపాధి నిధులు కలిపి మొత్తం ₹79.07 లక్షలతో 21 అంతర్గత రహదారులను సిమెంట్ రోడ్లుగా అభివృద్ధి చేయడానికి నిర్వహించే పనులకు మంత్రులు శంకుస్థాపనలు చేస్తారని చెప్పారు.



సిద్ధమైన సిమెంట్ రహదారి



ఎదురుచూస్తున్న కాశీగూడెం అంగన్‌వాడీ భవనం

సోమవారం 6 నవంబరు 2017

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**కౌతవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే :** మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన మూడున్నరేళ్ల తర్వాత ఒక మంత్రి అధికారికంగా పాల్గొని ప్రభుత్వ నిధులతో నిర్మాణాలకు ప్రారంభోత్సవ, శిలాఫలకాలను ఆవిష్కరించారు. మండలంలోని కౌతవరంలో ఆదివారం మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పర్యటించారు. ఎస్ఎఫ్‌సీ నిధులతో నిర్మించిన సిమెంట్‌రోడ్లను ప్రారంభించి, శిలాఫలకాలను ఆవిష్కరించారు. వెంట జడ్పీ ఛైర్‌పర్సన్ గద్దె అనూరాధ, స్వచ్ఛాంధ్ర వైస్‌ఛైర్మన్ డాక్టర్ సీఎల్. వెంకట్రావ్, మాజీ ఎమ్మెల్యే జయమంగళవెంకటరమణ, జిల్లా పాలసమితి డైరెక్టర్ వల్లభనేని బాబూరావు, కొసరాజు వెంకటాద్రిచౌదరి, మల్లిపెద్ది సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



సిమెంట్‌రోడ్డు ప్రారంభిస్తున్న మంత్రి ఉమా, పుష్పావతి, రావి తదితరులు

# వచ్చే ఎన్నికల్లో తెదేపాదే విజయం

**గుడివాడ నియోజకవర్గంపై జలవనరుల శాఖా మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు**

**కౌతవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే :** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో గుడివాడ కచ్చితంగా సైకిల్‌దేనని జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఉద్ఘాటించారు. ఆయన(ఎమ్మెల్యే కొడాలి నానిని ఉద్దేశించి) అన్ని వేళలా ప్రజల్ని మోసం చేయలేరని, ప్రజలు ఈ సారి గట్టిగా గుణపాఠం నేర్పుతారని పేర్కొన్నారు. గుడివాడకు చెందిన వైకాపా రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నాగిరెడ్డిపై మంత్రి ఉమా పలుమార్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. మా పార్టీకే చెందిన ఓ రైతు నాయకుడి వెంట తిరిగి నాల్గు మాటలు నేర్చుకుని ఈ వేళ పట్టిసీమ, పోలవరం ప్రాజెక్ట్‌లపై ఆ ప్రాంత నిర్వాసితులు, రైతుల్లో విషప్రచారం చిమ్ముతున్నారని ఇలాంటి వ్యక్తులు, పార్టీలకు ప్రజలు, రైతులే బుద్ధి చెప్పాలన్నారు.

## మూడున్నరేళ్లకు మొక్కు తీర్చుకున్న మంత్రి

మూడన్నరేళ్ల తర్వాత మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మండలంలోని కౌతవరంలో మొక్కు తీర్చుకున్నారు. నాలుగేళ్ల కిందట ఆయన ప్రతిపక్ష ఎమ్మెల్యేగా షిర్డీ సాయి ఆలయాన్ని సందర్శించి పూజలు చేశారు. రానున్న ఎన్నికల్లో తెదేపా గెలిచి మంత్రి అయితే ఆలయానికి వచ్చి పూజలు చేస్తానని మొక్కుకున్నారు. ఈ క్రమంలో ఆలయంలో ఆయన ఆదివారం సాయంత్రం పూజలు చేసి తన మొక్కును చెల్లించుకున్నారు. మహిళా నిర్వాహకులు ఆయనకు మంగళవాయిద్యాలు, పూర్ణకుంభ స్వాగతం పలికారు. మహిళా నిర్వాహకులు వడ్లమూడి శైలజ, పద్మజ, కళ్లేపల్లి సుధారాణి, తూము ప్రమీలరాణి తదితరులు పాల్గొన్నారు.



సాయిబాబాకు పూజలు చేస్తున్న మంత్రి ఉమా, మహిళా నిర్వాహకులు

## పులివెందులకు నీరిచ్చిన ఘనత చంద్రబాబుదే

పులివెందుల నియోజవర్గానికి సాగు, తాగునీటిని అందించిన ఘనత అపర భగీరథుడైన చంద్రబాబునాయుడుకే దక్కుతుందని ఎమ్మెల్సీ, తెదేపా జిల్లా అధ్యక్షుడు బచ్చుల అర్జునుడు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని కౌతవరంలో నిర్వహించిన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అప్పులతో ఉన్న రాష్ట్రంలో మూడేళ్లలో ₹ 2.5 లక్షల కోట్లతో సంక్షేమపథకాలు అమలు చేశారన్నారు. దేశంలో మరే రాష్ట్రంలోనూ ఇన్ని పథకాలు అమలు చేసిన దాఖలాల్లేవన్నారు. జిల్లాలో త్వరలో ఒకేసారి 50 వేలమంది పేదలకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేయనున్నట్లు వివరించారు. నియోజవకర్గ ఇన్‌ఛార్జి రావి వెంకటేశ్వరరావు, తెదేపా మండల అధ్యక్షుడు కొసరాజు బాపయ్యచౌదరి, జిల్లాపాలసమితి డైరెక్టర్ వల్లభనేని బాబూరావు, మల్లిపెద్ది సుబ్రహ్మణ్యంల ఆధ్వర్యంలో కౌతవరం ప్రధానగ్రామం, చిన, పెద ఎస్సీవాడలు, బలరామపురం, పద్మాలపాలెం, రజకులపేట, చెక్‌పోస్టు ప్రాంతాల్లో నేతలు, కార్యకర్తలతో కలసి ఇంటింటికీ తిరిగి చేసిన పనులు చెప్పి, చేయాల్సిన పనులను తెలుసుకున్నారు. తొలుత ఎన్టీఆర్, అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలేసి నివాళులర్పించి పార్టీ జెండాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో దేవినేని చంద్రశేఖర్, పిన్నమనేని బాబ్జి, గుత్తా చంటి, యలవర్తి శ్రీనివాసరావు, శాయన పుష్పావతి, కొసరాజు విజయభారతి, మరీదు నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



గ్రామంలో పర్యటిస్తున్న నాయకులు

బుధవారం 15 నవంబరు 2017

# గ్రామాల్లో శ్రీకనకదుర్గమ్మ రథం

**కౌతవరం(గుడ్లవల్లేరు):** మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం విజయవాడ శ్రీకనకదుర్గమ్మతల్లి అమ్మవారి ప్రచార దివ్యరథానికి గ్రామోత్సవాలు నిర్వహించారు. సోమవారం అర్ధరాత్రి కౌతవరం చేరగా అక్కడ పెద్దసంఖ్యలోనే మహిళలు, భక్తులు, గ్రామప్రముఖులు చేరుకుని పూజాదికాలు చేశారు. పసుపునీటిని మహిళలు వార పోశారు. మంగళవారం ఉదయం వేమవరం, గుడ్లవల్లేరు, కూరాడ, విన్నకోట గ్రామాల్లో అమ్మవారి రథం ఊరేగింపు చేశారు.



అమ్మవారి దివ్యరూపు

# పుస్తక పఠనంతో జ్ఞానసముపార్జన

**కౌతవరం, అంగలూరు(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే:** కౌతవరం, అంగలూరు, గుడ్లవల్లేరు శాఖా గ్రంథాలయాల వద్ద మంగళవారం గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు. తొలి రోజు ఉత్సవాలను సర్పంచులు బొర్రా వెంకటేశ్వరమ్మ, వల్లభనేని సుబ్బారావు, పడమట సుజాతలు జండావిష్కరణలతో ప్రారంభించారు. జిల్లా పాలసమితి డైరెక్టర్ వల్లభనేని బాబూరావు, జిల్లా తెదేపా ఉపాధ్యక్షుడు జంగం మోహన్‌రావు, గ్రంథాలయసంస్థ జిల్లా డైరెక్టర్ దుగ్గిరాల శివరావు, అధికారులు కోటేశ్వరరావు, పద్మజ, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# 50వ జాతీయ గ్రంధాలయ వారోత్సవములు

**కవుతరం - కృష్ణాజిల్లా గ్రంధాలయ సంస్థ శాఖా గ్రంధాలయం**

గౌ॥ శ్రీమతి కె. విజయకృష్ణన్, IAS
జెసి, జిల్లా గ్రంధాలయ సంస్థ పర్సన్ ఇన్‌ఛార్జి

గౌ॥ శ్రీ వై.కృష్ణారావు గారు
జిల్లా గ్రంధాలయ సంస్థ - కార్యదర్శి

## కార్యక్రమాలు

**ది.14.11.2017** : గ్రంధాలయ వారోత్సవాలు ప్రారంభం
ప్రారంభకులు : **పడమట సుజాత గారు** గ్రామ సర్పంచ్ కవుతరం మరియు గ్రంధాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు, పాఠకులు పాల్గొనెదరు. బాలల దినోత్సవం సందర్భంగా అప్పర్ ప్రైమరీ, ప్రైమరీ స్థాయిలో విద్యార్థినీవిద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహించబడును. బాలికలకు స్కిప్పింగ్, బాలురకు రన్నింగ్

**ది.15.11.2017** : పుస్తక ప్రదర్శన వారం రోజులు ఏర్పాటు చేయబడును.
ప్రారంభకులు : **డి.లక్ష్మణరావు గారు** గ్రంధాలయ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్

**ది.16.11.2017** : గ్రంధాలయ ఉద్యమములో పాల్గొన్న ప్రముఖులను స్మరించుచు పాఠకులకు ఉపన్యాసములు ఇప్పించబడును.

**ది.17.11.2017** : విద్యావేత్తలచే వివిధ సెమినార్లు - కవి సమ్మేళనం నిర్వహించబడును.

**ది.18.11.2017** : చిత్రలేఖనం, వ్యాసరచన, ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించబడును. 9,10 తరగతులకు సంపూర్ణ అక్షరాస్యతా దిశగా ప్రజలను చైతన్యపరుచుట. 6,7 త॥కు గ్రంధాలయ ఆవశ్యకత

**ది.19.11.2017** : మహిళాదినోత్సవం-మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించబడును.

**ది.20.11.2017** : ఉదయం 10గం॥లకు బాల బాలికలకు పాటల పోటీలు నిర్వహించబడును. అనంతరం ముగింపు సమావేశం పై కార్యక్రమములలో పాల్గొన్న విజేతలకు బహుమతి ప్రధానం.

## సభా కార్యక్రమము

**అధ్యక్షులు** : **పడమట సుజాత** గారు సర్పంచ్ - కవుతరం

**ముఖ్య అతిథి** : **వల్లభనేని బాబూరావు** గారు, జిల్లా పాల ఉత్పత్తిదారుల సహకార సంఘ డైరెక్టర్
**డా॥ చింతపల్లి [illegible]** గారు, కవుతరం పిహెచ్‌సి వైద్యాధికారి

**విశిష్ట అతిథులు** : **డా॥ రామచంద్రరావు** గారు, విశ్రాంత వైద్యులు
**కె.ఆర్.ప్రసాద్** గారు, యోగా మాస్టార్, కవుతరం
**బొల్లా నరసింహారావు** గారు, పిఏసిఎస్ అధ్యక్షులు, కవుతరం

**ఆహ్వానితులు** : **అరవ పిచ్చయ్య** గారు, మాజీ సైనిక ఉద్యోగి, కవుతరం
**శ్రీమతి మేరీ** గారు, ప్రధానోపాధ్యాయురాలు, జెడ్పీ హైస్కూల్, కవుతరం
**కుమారస్వామి** గారు, కార్యదర్శి, కవుతరం పంచాయితీ
**కూనము ప్రమీలారాణి** గారు, గ్రంధాలయ అభివృద్ధి కమిటీ మెంబర్, కవుతరం
**కొల్లి నాంచబాబు-కృష్ణకుమారి** గారు దంపతులు, సంఘ సేవకులు
**బాడిగ శశిభూషణ్** గారు
**ముత్త నాగేశ్వరి** గారు, పంచాయితీ మెంబర్
**కూనము శంకరరావు** గారు, చైర్మన్, గౌతమేశ్వరస్వామి దేవాలయం,కవుతరం
**అల్లనేని రాధిక** గారు, చైర్మన్, చెన్నకేశ్వరస్వామి దేవాలయం,కవుతరం
**సమ్మెట నాగేశ్వరరావు** గారు, విశ్రాంత ఆర్టీసి ఉద్యోగి

గ్రంధాలయ సీనియర్ పాఠకులు :
షేక్ సిలార్‌గారు, రెహ్మాన్ గారు, బొబ్బా లక్ష్మీ కుమారిగారు, ఎస్.భవాని గారు, సుధీర్‌గారు, ఎస్.ప్రసాద్‌గారు, రాజ్యలక్ష్మి గారు, ఈదే రాంబాబు గారు.

వందన సమర్పణ : యార్లగడ్డ జయలక్ష్మి, లైబ్రేరియన్, కవుతరం



స్మారక
ధాలయం
14.11.1991
స్వాగతం
సుస్వాగతం
వారోత్సవములు
నుండి 20-11-2017



వెంకటనారాయణ స్మారక
ది.14.11.1991
స్వాగతం
సుస్వాగతం
50వ జాతీయ
నుండి 20-11-2017



వెంకటనారాయణ స్మారక
14.11.1991
స్వాగతం
సుస్వాగతం
కృష్ణాజిల్లా
సంస్థ
50వ జాతీయ
వారోత్సవములు
నుండి 20-11-2017


స్వాగతం
సుస్వాగతం
50వ జాతీయ గ్రంథాలయ వారోత్సవములు
ది 14-11-2017 నుండి 20-11-
కవుతరం


వెంకటనారాయణ
ది.14.11.1991
కవుతరం
స్వాగతం
సుస్వాగతం
50వ జాతీయ గ్రంథాలయ వారోత్సవములు
ది 14-11-2017 నుండి 20-11-2017
కవుతరం


కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ
0వ జాతీయ గ్రంథాలయ వారోత్సవము
ది 14-11-2017 నుండి 20-11-2017
కవుతరం


సుస్వాగతం
కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ
50వ జాతీయ గ్రంథాలయ వారోత్సవములు
14-11-2017 నుండి 20-11-2017
కవుతరం

**గురువారం 16 నవంబరు 2017**



**కౌతవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే:** మండలంలోని కౌతవరం శ్రీ చెన్నకేశవస్వామి ఆలయంలో బుధవారం కార్తీక వనసమారాధన నిర్వహించారు. గ్రామానికి చెందిన కమ్మ, కాపు సామాజిక వర్గీయులు సంయుక్తంగా ఈ కార్యక్రమం చేపట్టారు. ఉసిరిచెట్టు వద్ద మహిళలు పూజలు చేయగా, అనంతరం అన్న సమారాధన చేశారు.

**శనివారం 18 నవంబరు 2017**

# తూర్పు కాపుల కార్తీక వనసమారాధన

**కౌతవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే:** కౌతవరం ఒకటో వార్డులో శుక్రవారం తూర్పు కాపు సంఘీయుల కార్తీక వనసమారాధన నిర్వహించారు. రావి, వేప చెట్ల వద్ద మహిళలు పూజలు చేశారు. కూరాడ, కౌతవరం, గుడ్లవల్లేరు పరిసర గ్రామాలకు చెందిన సంఘీయులు పెద్దసంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు. ఏర్పాట్లను లంక గణపతి, సూర్యనారాయణ, బెవర సత్యనారాయణ, నడిమింటి నడిమింటి ఈశ్వర్, యువకులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

బుధవారం 22 నవంబరు 2017

# రైతు సంక్షేమానికే తొలి ప్రాధాన్యం

**కౌతవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే :** రైతు సంక్షేమానికి రాష్ట్రప్రభుత్వం తొలి ప్రాధాన్యం ఇస్తోందని, గతంలో ఎన్నడూ లేని విధంగా రైతులకు లక్షల ఖరీదైన వ్యవసాయ యంత్ర పరికరాలను అందిస్తోందని జడ్పీ ఉపాధ్యక్షురాలు శాయన పుష్పావతి పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద మంగళవారం సాయంత్రం రాష్ట్రీయ కృషి విజ్ఞాన యోజన(ఆర్‌కేవీవై) పథకం కింద మండలంలోని కౌతవరం రైతు సీహెచ్. జగన్మోహన్‌రావుకు 50 శాతం రాయితీపై ప్రభుత్వం అందించిన వరి నాటు యంత్రం(ట్రాన్స్‌ప్లాంటర్)ను ఆమె అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ₹ 13 లక్షల విలువైన ట్రాన్స్‌ప్లాంటర్‌ను సగం ధరకే రైతులకు ప్రభుత్వం ఇస్తోందని, అలాగే రైతు రథం పేరిట ట్రాక్టర్లనూ అందించిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కొసరాజు విజయభారతి, ఏవో నిమ్మగడ్డ రమాదేవి, ఎంపీటీసీ సభ్యురాలు అన్నపూర్ణ, తెదేపా నేతలు శాయన సూర్యప్రసాదరావు, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



**ట్రాన్స్‌ప్లాంటర్‌ను రైతుకు అందజేస్తున్న పుష్పావతి, విజయభారతి తదితరులు**